నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 30 డిసెంబర్ 2025






## బూత్ లెవల్ నుండి టీడీపీని
# బలోపేతం చేస్తాం..

జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన పనబాక లక్ష్మి, డాలర్స్ దివాకర్ రెడ్డిలు

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన పనబాక లక్ష్మి తెలిపారు. సోమవారం రేణిగుంట రోడ్డు లోని టిడిపి పార్లమెంటు కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలుగా పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా డాలర్స్ దివాకర్ రెడ్డిలు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నలుమూలల నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు వనపాక లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, రాబోయే రోజులలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని అందుకు జిల్లా పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు.
పార్టీ క్రమశిక్షణ ఐక్యత ప్రజాసేవ

మిగతా 5లో..





## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో
# అలసత్వం వద్దు


### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 50 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరిపి, నిర్దేశిత గడువులోగా బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలని పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్ అండ్ అడ్మిన్ ఇంచార్జ్) రాజశేఖర రాజు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ సాయినాథ్, డీటీసీ డీఎస్పీ రాంబాబు పాల్గొన్నారు. ప్రజలు నేరుగా అధికారులను కసి తమ సమస్యలను

మిగతా 2లో..









నేడు జరగనున్న వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం సందర్భంగా తిరుమలలో ఏర్పాట్లు వైభవోపేతంగా విద్యుత్‌దీపాలంకరణలతో, వివిధ రకాల ఫల,పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఏర్పాట్లను తిరుమల ఈఓ పర్యవేక్షించారు.

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను
# పరిశీలించిన టీటీడీ ఛైర్మన్

భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, సదుపాయాలను పరిశీలించిన అధికారులు
ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీ పర్యవేక్షణ

8లో





## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు
# 428 అర్జీలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 428 అర్జీలు అందాయి. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహించడం జరిగినది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివ శంకర్ నాయక్, సుధారాణి, రోజ్మాండ్ లు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, అనంతరం ఆన్లైన్ నమోదుతో సిబ్బంది అర్జీదారులకు రసీదులు అందించారు.

# నగిరి నింద్ర విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలి

**- నగరిలో అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో నగరి బస్టాండ్‌లో మానవహారం**



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నింద్ర విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని కోరుతూ అఖిలపక్ష పోరాట సాధన సమితి ఆధ్వర్యంలో నగరి బస్టాండ్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా నగరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించి పుత్తూరు వడమలపేట మండలాలను తిరుపతి జిల్లాలో నగరి విజయపురం మండలాలను చిత్తూరు జిల్లాలో కలపడం జరిగింది. కానీ నగరి నింద్ర విజయపురాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతామని ప్రతిపక్ష నాయకులు ప్రస్తుతం మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభలో ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత మంత్రుల సబ్ కమిటీ కూడా అన్ని విధాలుగా విద్యా వైద్య ఆరోగ్యపరంగా రవాణ సౌకర్యం పరంగా తిరుపతి జిల్లా ఈ మూడు మండలాలనూ తిరుపతిలో జిల్లాలో కలపాలని ప్రకటించారు. కానీ ఇప్పుడు నిన్న జరిగిన కేంద్ర క్యాబినెట్లో కనీసం మూడు మండలాల గురించి ఎలాంటి చర్చ లేకుండా యధావిధి కొనసాగుతాయని చెప్పడాన్ని మూడు మండల ప్రజలు బాధతో ఆవేదనతో బాధపడుతున్నారు కావున ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మీరు అనుభవజ్ఞులు విద్య వైద్య రవాణా పరంగా తిరుపతి జిల్లా మూడు మండలాలకు అనుకూలం కావున మీరు ప్రకటించిన విధంగా మూడు మండలాల్లో తిరుపతి జిల్లాలో కలపాలని మానవహారం నిర్వహించడం జరిగింది. సోమవారం ఓం శక్తి గుడి నుంచి ర్యాలీగా వెళ్ళి ఆర్డీవో కార్యాలయం దగ్గర నిరసన తెలియపరుస్తూ అనంతరం అర్డీఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీ నాయకులు కోదండయ్య బాబు మదన కుమార్ , వేలన్ గోపి రవి రాజవేలు సుబ్రమణ్యం సోము కన్నయ్య నాగూర్ నాగరాజు ప్రజా సంఘాల నాయకులు మునిరత్నం చంద్రశేఖర్ ప్రతాప్ ముత్తు సురేష్ నగోమి ధనలక్ష్మి హేమలత కలయివాని దీప నదియా మోహన్ బాబు వీరితోపాటు ప్రజలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కందాడులో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం కందాడు పం చాయతీలో ఏర్పేడు మండల జనసేన నాయకులు మునిశేఖర్ సారథ్యంలో సోమవారం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ క్రియాశీల సభ్యులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత బలపడేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై విలువైన సూచనలు అందించారు. జనసేన పార్టీ ఏర్పేడు మండల అధ్యక్షులు గుడిమల్లం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కిరణ్ రామిశెట్టి మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో ప్రతి పంచాయతీలో ఇలాంటి సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు మరింత చేరువై, వారికి భరోసా ఇస్తూ జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, కుమార్, పసుపులేటి నవీన్, చిరంజీవి, ఏర్పేడు మండల నాయకులు సురేంద్ర, దిలీప్, వంశీ, మునయ్య, రాజశేఖర్, జమున తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పట్ల అధికారులు ఆలసత్వం పాటిస్తే చర్యలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ ఆఫీస్‌లో సోమవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలు నుండి వినతులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు అలసత్వం పాటిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అధికారులు మీ సమస్యలను పట్టించుకోకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 3సావిత్రి బాయి పూలే జయంతి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, కవయిత్రి, రచయిత్రి సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వావిద్యాలయం కూడలిలో జనవరి 3వ తారీఖున జరగనున్న సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ మహోత్సవానికి విచ్చేయాల్సిందిగా తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తిని ఆహ్వానించిన విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు.



## పాండిచ్చేరిలో ఘనంగా ఎమ్మెల్యే ముందస్తు జన్మదిన వేడుకలు



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముందస్తు జన్మదిన వేడుకలు పాండిచ్చేరిలో ఘనంగా జరిగాయి. జిజేఎం సెల్వ ఆధ్వర్యంలో ఓసియన్ స్ప్రే రిసార్టులో శనివారం రాత్రి కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాండిచ్చేరి లోని స్థానిక పార్టీల నాయకులు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కి పూల కిరీటాలు, గజమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సొంత బాబాయి విలువైన భూమిని కాజేశాడు

### న్యాయం చేయాలని బాధితురాలు ఆవేదన



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం కలిమి చేను గ్రామానికి చెందిన మునిలక్ష్మికి వారి తల్లిదండ్రులు 85 సెంట్ల భూమిని వ్రాసిచ్చారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లల ఉండటం గమనించిన తన సొంత బాబాయి వావిళ చేను గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి మాయ మాటలు చెప్పి దాదాపు 20 లక్షల విలువైన భూమిని రిజిస్టర్ చేయించుకున్నాడు. సమాచారం తెలుసుకున్న బాధితురాలు భర్త మోహన్ రెడ్డి తన భార్య చిన్నాన్న చేసిన మోసంపై గ్రామంలో పంచాయతీ నిర్వహించాడు. పంచాయతీలో పెద్దల నిర్ణయానికి ఏ మాత్రం ఏకీభవించకపోవడమే కాకుండా తమపై దౌర్జన్యానికి దిగాడని బాధితురాలు ఆవేదన వ్యక్తపరిచారు ఈ నేపథ్యంలో మారేపల్లిలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. సదరు విషయమై స్పందించిన డాక్టర్ థామస్ బాధితురాలికి న్యాయం చేయాలని స్థానిక ఎమ్మార్వో మరియు కార్వేటినగరం సిఐలను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక ఎస్సై మోసంచేసిన వారిని స్టేషన్కు పిలిపించి విచారణ చేపట్టారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు..జిల్లా ఎస్పీ తుషార్ డూడి

మొదటిపేజీ తరువాయి

విన్నవించుకున్నారు."ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం," అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాలని ఎస్పీ మరోసారి గుర్తు చేశారు.

## శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.సోమవారం స్వామివారినిప్రత్యేకంగా అలంకరిం చారు. స్వామివారికి భక్తులు అభిషేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇచ్చారు . ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. అనంతరం అష్ట శివ లింగ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షుడిగా ఊరందూరు బాలాజీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గంలో బి బాలాజీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ బీసీలు అభ్యున్నతికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని బీసీలు అన్ని రంగాలలో ఎదగాలని అలా ఎదగడానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ పదవి నాకు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## భూ సమస్య పరిష్కారంతో సీసీ రోడ్డు నిర్మాణానికి మోక్షం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం శివనాథపాలెం గ్రామంలో 20 సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూ సమస్యను తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజు నాయుడు, ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో పరిష్కారం చేశారు. సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, వీఆర్వో గోపిరెడ్డి, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ నాగరాజు , మధు, గ్రామ తెలుగుదేశం పార్టీ లీడర్ శంకరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో భారతీయ జనతా పార్టీ జాతీయ నేత తరుణ్ చుగ్, స్వాగతం పలికిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ కి ఆలయ అతిథి గృహం వద్ద భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆత్మీయ స్వాగతం తెలియజేయటం జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం తదనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టీటీడీ బోర్డు పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ అధికారులతో కలిసి వారికి స్వామి అమ్మవార్లు చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ రెడ్డి, కోనేటి అయ్యప్ప, సజ్జా హరీష్, సిద్దు రాయల్, శ్రీధర్, రవి రాయల్, దీపక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

**- నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అర్హులైన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని పూడేరు సచివాలయం వద్ద జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కార్మికులకు



సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు. మస్టర్ల నమోదులో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లోనే ఉపాధి హామీ పనులు చేపట్టి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్, ఎన్ ఆర్ఈ జి ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్‌లో ప్రజల సమస్యలు పరిష్కారం



**చిల్లకూరు మేజర్ న్యూస్:** మండల తహశీల్దార్ కార్యాలయంలో "రెవెన్యూ క్లినిక్" ను తహశీల్దార్ కె శ్రీనివాసులు ప్రారంభించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్ లో ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించబడతాయని తెలియజేశారు. ప్రజలందరూ రెవెన్యూ క్లినిక్ ను ఉపయోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

# మహిళా వర్సిటీ పాలకమండలిలో కీలక నిర్ణయాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా యూనివర్సిటీ పాలకమండలి సమావేశం సోమవారం విసి ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ఎన్.రజిని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 15 కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా రిజిస్ట్రార్ గడువు త్వరలో ముగుస్తున్న నేపథ్యంలో ప్రొఫెసర్ ఆర్ ఉష రిజిస్ట్రార్‌గా నియమించేందుకు పాలకమండలి ఒక నిర?యానికి వచ్చారు. కెరియర్ అడ్వాన్స్ అప్రూవల్ నేపథ్యంలో ఐదు మందికి కమిటీ పదోన్నత కల్పించనున్నారు. స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ విభాగంలో రెండు అంతస్తుల భావన నిర్మాణానికి అంగీకరించారు. అధ్యాపకులకు యు జి సి స్కీమ్ కింద కుటికల్స్ హోదాను కల్పించనున్నారు. ఇద్దరు ప్రొఫెసర్లను ప్రాక్టీస్ కింద నియామకానికి అనుమతి పాలకమండలి అనుమతించింది. యూనివర్సిటీ స్నాతకోత్సవం నిర్వహించేందుకు అంగీకారం తెలిపింది. అలాగే ఇతర రెగ్యులర్ పరిపాలన విషయాలపై పాలకమండలిలో చర్చించి ఆమోదించారు.

# రైతులు రీ సర్వే ను సద్వినియోగం చేసుకోండి

**వాకాడు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమమును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మాన్యాల నట్టు, జమీన్ కొత్తపాలెం గ్రామాలలో రీ సర్వేపై గ్రామసభలు డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ ఆధ్వ



ర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమం జరిగేటప్పుడు రైతులందరికీ తెలియజేయాలని అధికారులను ఆయన కోరారు, ఎలాంటి అవ్వకతవకలు జరగకుండా రైతులకు అడంగల్, వన్ బి ద్వారా రీ సర్వేలో కొలతలు ప్రకారం భూమి హద్దుల ద్వారా రీ సర్వే కొనసాగించాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రైతులకు కొనుగోలు ద్వారా కానీ, నేషనల్ ఖాతాలో ఉన్న భూములకు సంబంధించి రెగ్యులర్ ఖాతాలోకి భూములను చేసుకోవచ్చునన్నారు. రెగ్యులర్ ఎల్.పి నంబరు రైతు పేరుతో వస్తుందన్నారు, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. జమీన్ కొత్తపాలెంలో 320 ఎకరాలు, మాన్యాలునట్టు 341 ఎకరాలు అడంగల్ ద్వారా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వో శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను సమితి సభ్యులు ఆవిష్కరించారు. సోమవారం ఉదయం జరిగిన ఈకార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం మొత్తం హిందూ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా గూడూరు నగరం నందు జనవరి 3 నుంచి డాక్టర్ సిఆర్ రెడ్డి కళ్యాణమండపం నందు హిందూ సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మురళి రెడ్డి మాట్లాడుతూ " హిందూ సంఘటితం కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి సభ్యులు జీవీఎస్ పవన కుమార్, సాయి విద్యానికేతన్ సంస్థల బాధ్యులు వెంకటేశ్వర్లు, మన్నూరు మల్లికార్జున, సనత్ కుమార్ రెడ్డి , మయూరి శ్యామ్, కోట రామారావు, సోమిశెట్టి చెంచురామయ్య, ఎస్ ఎల్ ఎన్ స్వామి, దయాకర్, మనోహర్ పాల్గొన్నారు.



# పనబాకను కలసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాశిం

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన కేంద్ర మాజి మంత్రి పనబాక లక్ష్మిని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని పార్టీ పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు కూడ పనబాక లక్ష్మిని కలిసారు.ఈ సందర్భంగా పనబాక లక్ష్మి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పార్టీలో వర్గాలకు తావు లేకుండా కలిసి మెలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఎంఎల్‌ఏ వెంట తూర్పుకనుపూరు ముత్యాలమ్మ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ దశరధరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్‌రహీమ్, బిల్లు చెంచురామయ్య, మస్తాన్‌నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య, చంద్రమౌళినాయుడు, శరత్‌యాదవ్, మల్లిఖార్జున్‌రెడ్డి, జలీల్‌బాష, దార సురేష్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పనబాకను కలసిన నియోజకవర్గ నాయకులు**

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన కేంద్ర



మాజీమంత్రి పనబాక లక్ష్మిని నియోజకవర్గ నాయకులు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తిరుపతి జిల్లా అధ్యక్షులుగా పార్టీ పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పనబాక లక్ష్మి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పార్టీలో వర్గాలకు తావు లేకుండా కలిసి మెలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

# స్థల వివాదంపై తహసీల్దార్ కు వినతి



**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని జయంపు గ్రామానికి చెందిన పండ్లురు కృష్ణారెడ్డి స్వాధీనం లో సర్వే నంబర్ 158/1, 7లో ఉన్న స్థలానికి ఏర్పాటు చేసుకున్న పెన్సింగ్ రాళ్ళను అదే గ్రామానికి చెందిన పొదలకూరు శ్రీనివాసులు నాయుడు, ఆయన భార్య, కుమారుడుతో పాటు బయట వ్యక్తులు మరి కొందరు కలసి మాపై రాడ్లు, కర్రలతో దౌర్జన్యం చేసి పెన్సింగ్ తొలగించారని సోమవారం తహసీల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణా? రెడ్డి కుమార్తె లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ తమ స్వాధీనం లో ఉన్న స్థలం లో ఎంతోకాలంగా పశువులు కట్టేసుకుంటున్నామన్నారు. ఈ స్థలం విషయమై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లో కేసు వేయగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారని పేర్కొన్నారు. కోర్టులో ఉన్న విషయాన్ని స్థలం లో బోర్డు ఏర్పాటు చేయగా శ్రీనివాసులు నాయుడు కుటుంబ సభ్యులు ఆదివారం దౌర్జన్యం గా తొలగించరన్నారు. మాపై దాడికి దిగి దౌర్జన్యంగా పెన్సింగ్ రాళ్లు తొలగించిన విషయం పై పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని తహసీల్దార్ ను కోరారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**యాదమరి మేజర్‌న్యూస్ :** మండల పిఆర్టియు శాఖ చిత్తూరు జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు జె.హిమబిందు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు టి.రుక్మిణమ్మ ,హెచ్.ఎల్.ఎన్.ప్రసాద్ లచే 2026నూతన సంవత్సరం పి.ఆర్.టి.యు వాల్ క్యాలెండర్ ,స్టిక్కర్ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమం నకు, రాష్ట్ర కౌన్సిలర్ జె.భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శివప్రసాద్, సురేష్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్, జిల్లానాయకులు సి.రమేష్,షకీల్ అహ్మద్, హరికృష్ణ, ఆనంద పిళ్లై, లత రమణి, సరస, మురళిబాబు, అబ్దుల్ సమ్మద్, నాగేశ్వరశెట్టి, ఆసియాభాను, లత, మురళి, ధనంజయ, తులసిప్రసాద్, దాము, శ్రీనివాస మందడి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పట్టాభిరామాలయం క్యాలెండర్ ఆవిష్కరణ

**వాకాడు మేజర్ న్యూస్ :** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను చెన్నైలోని కుమరప్ప మేస్త్రి స్ట్రీట్ లోని సాయిషణ్ముగ ట్రేడర్స్ ప్రాంగణంలో పొక్కాలి సతీష్ కుమార్ వారి బృందం చే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా



సతీష్ కుమార్ మాట్లాడుతూ జీవనా ధారం కోసం వ్యాపార నిమిత్తంగా చెన్నైలో స్థిరపడినప్పటికీ తమ గ్రామం పై ఉన్న మక్కువతో ప్రతి సంవత్సరం మిత్రుల సహాయ సహకారాలతో గత పది సంవత్సరాలకు పైగా శ్రీ పట్టాభిరామాలయం లో జరిగిన విశేషమైన సందరాలలోని చిత్రాలతో క్యాలెండర్ ను సిద్ధం చేయిస్తారని, తమ స్వగ్రామంలోని ఆలయం క్యాలెండర్‌ను చెన్నైలో ఆవిష్కరించడం గర్వకారణంగా, సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్థికంగా సహకరించిన వ్యాపార మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలోఅనిల్,సురేష్,మురళి,రవి, మణి,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగలాపురం పట్టణ యువ నాయకుడు నరేంద్ర రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు మేజర్‌న్యూస్:** నాగలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నరేంద్ర రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రాండ్ కేక్ కట్టింగ్ వేడుకను సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యక్రమ సమన్వయకర్త కురపాటి శంకర్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. కూరపాటి శంకర్ రెడ్డి ఆదేశాలతో నాగలాపురం పట్టణంలో యువ నాయకుడు నరేంద్ర రెడ్డి చాలా చురుగ్గా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. జన్మదిన సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి నరేంద్ర రెడ్డిని ఆశీర్వదించాడు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సతీష్ నాయుడు, మునస్వామి యాదవ్, మోహన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, లక్ష్మీపతి, కార్తిక్, మునిచంద్ర నాయుడు, రామ్ రెడ్డి తదితర పార్టీ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# ముంత పోయినా చెంబు దక్కిందన్న సామెతతో కోట మండలం తిరుగి నెల్లూరు జిల్లాలో చేరిక

**- ఆనందంలో కోట మండల ప్రజలు**

**కోట, మేజర్‌న్యూస్:** ముంత పోయినా చెంబు దక్కిందన్న సామెతతో తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న కోట మండలంను తిరిగి నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం చేర్చడంతో కోట మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆంగ్లేయుల ప్రభుత్వ కాలం నాటి నుంచి నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడం జరిగింది. అయితే గత సాధారణ ఎన్నికలు సమయంలో తండ్రీ కొడుకులైన నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబు గూడూరు నియోజకవర్గాన్ని తిరిగి నెల్లూరు జిల్లాలో విలువ చేసేందుకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఆ హామీని తండ్రి, కొడుకులు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబు నిలబెట్టుకో పోవడంతో గూడూరు నియోజకవర్గంలోని ప్రజలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంఘాలు, జర్నలిస్టు సైతం గురు నియోజకవర్గాన్ని తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలి లేదా గూడూరు ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గూడూరు తో పాటు కోట మండల కేంద్రంలోనూ జేపిసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతున్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇచ్చినప్పటికీ. చివరకు గూడూరు నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు,కోట మండలాలను మాత్రమే తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతున్నట్లు ప్రభుత్వం ఆమోదముద్ర వేయడం జరిగింది. దీంతో కోట మండల ప్రజలు, జేపీసీ నాయకులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. కానీ కోట,వాకాడు గ్రామాలు అన్నదమ్ముల ఎన్నో ఏళ్లుగా మెలిగినప్పటికీ వాకాడును వేరు చేస్తూ తిరుపతి జిల్లాలో కలుపుతూ కోట మండలాన్ని మాత్రమే నెల్లూరు జిల్లాలో విలీనం చేయడంతో కొందరు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు.

# పనబాకను కలిసిన తెదేపా చిట్టమూరు నాయకులు





**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షురాలుగా ఎన్నికైన పనబాక లక్ష్మిని ఆ పార్టీ చిట్టమూరు మండల నాయకులు పలువురు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నాడు ఎంపీగా, పనిచేసే లక్ష్మిగా పేరొందిన ఆమెకు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులుగా ఎన్నిక కావడం సముచిత స్థానమన్న పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సన్మానించి, అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసినట్లు మేజర్‌న్యూస్‌కు చెప్పారు. అదేవిధంగా తుడా చైర్మన్, తిరుపతి జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు డాలర్ దివాకర్ రెడ్డిని కూడా కలిసినట్లు తెలిపారు. తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి పనబాక లక్ష్మి, డాలర్ దివాకర్ రెడ్డిలను కలిసిన వారిలో ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళ పల్లె జడ్పీ హైస్కూల్లో 1998-99 సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం తమ చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థులందరూ వారి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని పాత జ్ఞాపకాలు గుర్తు చేనుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుడు సోషల్ సబ్జెక్ట్ టీచర్ మాధవన్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై.సోమశేఖర్ రెడ్డి, వై.బాలు, కత్తి సుధాకర్, రఘునాథ్ రెడ్డి, మురళి, శంకర్, బాల ముని, కేశవులు, లోక, జయలక్ష్మి, రేవతి, కిరణ్, భారతి, మాధవి, శ్రీలేఖ, మునికృష్ణ, విజయ్, గాయత్రి, రాజశేఖర్, శేషాద్రి, వసంత, కవిత, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.



# పొలంలో పేకాట ఆడొద్దు అన్నందుకు వ్యక్తిపై దాడి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని బాలాజీ కాలనీకి చెందిన వెంకటరమణా కుమారుడు సుబ్రహ్మణ్యం ఆదివారం సాయంత్రం జగనన్న కాలనీ సమీపంలోని కోళ్ల ఫారం వద్ద ఉన్న తమ పొలంలో ఐదు మంది మద్యం సేవిస్తూ పేకాట అడుగుతుండటంతో ఇక్కడపేకాట ఆడరాదని అన్నందుకు తనపై దాడి చేసి గాయపరిచారని గమ నించిన స్థానికులు పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించా రని, పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ కూడా చేశామని బాధితుడు తెలిపారు.



# నూతన జిల్లా టీడీపీ అధ్యక్షురాలుని కలిసిన తేదేపా నేతలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షురాలుగా నియమితులైన మాజీ కేంద్రమంత్రి, టీటీడి బోర్డు సభ్యురాలు, డాక్టర్ పనబాక లక్ష్మీని సోమవారం తిరుపతి లోని టీడీపి జిల్లా కార్యాలయంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిసిసెల్ కార్యవర్గసభ్యులు పాడి వెంకట సుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు, ఏఎంసి డైరెక్టర్ దువ్వూరు పవిత్ర రెడ్డి, కిరణ్, పలువురు తెదేపా నేతలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పదిలో ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తాం: జిల్లా విద్యాశాఖ అధికారికి ఎస్టీయూ నాయకుల హామీ

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** 2026 వ సంవత్సరంలో విద్యాశాఖ నిర్వహించునున్న పదవ తరగతి పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి ఎస్టియు సంఘం ఉపాధ్యాయులు కృషి చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ కు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారిని ఆయన కార్యాలయంలో ఎస్టియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా విద్యాశాఖ అధికారిని దుశ్యాలువాతో సత్కరించారు. అనంతరం ఎస్టియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి చే ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాజ్, ఆర్థిక కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర నాయకులు గంటా మోహన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు దేవరాజులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యువరాజు, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రన్, జిల్లా మహిళా కన్వీనర్ రాధా కుమారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆటుకారి చంద్రశేఖర్, బొబ్బిలి రెడ్డి సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం పిళ్ళై, రంగనాథం, గణపతి, మధు, ఢిల్లీ ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దబ్బ రెడ్డి, లక్ష్మీపతి, కమలాపతి, సుల్తాన్, నాగభూషణం, పరంధామ పాల్గొన్నారు.



# విద్యతోనే ఉన్నత లక్ష్యం సాధ్యం: తుడా చైర్మన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యతోనే ఉన్నత లక్ష్యం సాధ్యమని తుడా చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మధురానగర్‌లోని సెవెన్ హిల్స్ హైస్కూల్ 37వ వార్షికోత్సవం సోమవారం మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ కలిగిన విద్య జీవితంలో అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్తుందన్నారు. పిల్లలు పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ సమాజానికి దేశానికి శ్రేయసకరమని, తద్వారా తమ జీవితం సార్థకమవుతుందని తెలియజేశారు. టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఏపీ స్టేట్ గ్రీనింగ్ అండ్ వెరిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులని, దేశం భవిత విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. యువత సరైన మార్గంలో ప్రయాణించి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. డీఈఓ కేవిఎన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీవారి సన్నిధిలో అభ్యసించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఉన్నత విలువలు క్రమశిక్షణ ధ్యేయంగా గత 37 సంవత్సరాల ఎంతో మంది ఉత్తమ విద్యార్థులను తయారుచేసిన సెవెన్ హిల్స్ హై స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం రెండు సంవత్సరాలలో పదవ తరగతిలో 550 మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం అతిథులను హై స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నేత అజయ్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్, హైస్కూల్ చైర్మన్ శ్రీనివాస్, హరినాధ శర్మ, అడ్మిస్ట్రేస్ హేమలత, ఉపాధ్యాయులు బృందం, పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ముగిసిన భారతీయ విజ్ఞాన సమ్మేళనం

### జ్ఞాన పరంపర సాంకేతిక విజ్ఞానంతో సాధ్యం
### సమ్మేళనంలో పలువురు వక్తలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ జ్ఞానపరంపరతో సాంకేతిక పరిజ్ఞాన సమన్వయంతో ముఖ్య భూమిక పోసుకుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జాతీయ సంస్కృ వర్సిటీ వేదికగా గత నాలుగు రోజులుగా జరిగిన భారతీయ విజ్ఞాన సమ్మేళనం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఐఐటి గాంధీనగర్ ఆచార్యులు రాఘవనరసింహన్ తిరునారాయణన్, ముంబై ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణియన్ ఇండోర్ ఐఐటీ ప్రొఫెసర్ జీఎస్ మూర్తి పలువురు నిపుణులు పాల్గొని ప్రసంగించారు. ఖగోళ గణిత విజ్ఞానం, సిద్ధాంత-వేదాంగ జ్యోతిషం, పరిపూర్ణ ఆరోగ్యవిజ్ఞానం, వాస్తు విజ్ఞానం, భాషావిజ్ఞానం, సంప్రదాయవైద్య విజ్ఞానం, వ్యవసాయం, పశు పాలన విజ్ఞానం, నిర్వహణవిజ్ఞానం, ధాతువిజ్ఞానం, శక్తి వనరుల సంరక్షణ విజ్ఞానం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం, వాతావరణ సముద్ర విజ్ఞానం, భారతీయ కళావిజ్ఞానం వంటి వివిధ అంశాలపై 700 మంది అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తమ పోస్టర్స్‌ను ప్రదర్శించి వాటిని విశ్లేషించారు. భారతీయ జ్ఞానపరంపరను, విజ్ఞానాన్ని ప్రపంచానికి అందించిందో తెలియజేస్తూ, సంస్కృతంలో ఉన్నటువంటి శాస్త్రజ్ఞానాన్ని ఆధునిక టెక్నాలజీని వాటికి సమన్వయిస్తూ ముందుకు సాగాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వేదికగా భారతీయ విజ్ఞాన సమ్మేళనం నిరూపించడం అభినందనీయమన్నారు. ఐఐటి డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ రాజు మాట్లాడుతూ సైన్స్ అండే టెక్నాలజీ ప్రభావాన్ని భావిభారతానికి అందించడానికి విజ్ఞాన భారతి చక్కని వేదికగా ఈ సమ్మేశనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం పలు అంశాలపై సదస్సులో ప్రతిభచూసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.





# బూత్ లెవల్ నుండి టీడీపీని బలోపేతం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

టిడిపి బలమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తల దేనని చెప్పారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్ర మా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఆంధ్రప్రదేశ్ చేరబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలులో 98% అమలు చేసిన ఘనత టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దేనిని చెప్పారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ తిరుపతి జిల్లా నలుమూలల నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు అధ్యక్షురాలు పనభాక లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి లను గజ పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్,శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పుగోరు మురళీకృష్ణారెడ్డి, శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఊకా విజయ్ కుమార్, జేబీ శ్రీనివాస్, యశ్వంత్ రెడ్డి,ఊట్ల సురేంద్ర నాయుడు, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, సింగంశెట్టి సుబ్బ రామయ్య, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య, సుబ్బు యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# స్కేటింగ్‌లో భాష్యం విద్యార్థి ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**

విశాఖపట్నం వేదికగా ఈనెల 26 నుంచి 29 వరకు జరిగిన 69వ జాతీయ స్థాయి స్కేటింగ్ 1000 మీటర్ల పోటీలలో తిరుపతి భాష్యం స్కూల్లో చదువుతున్న విద్యార్థిని కే.ఖ్యాతి కాంస్య పథకాన్ని సాధించింది. అలాగే 9 నుంచి 14 వరకు జరిగిన 63వ జాతీయ స్కేటింగ్ పోటీలలో రిలే రేస్ (2000 మీటర్ల)లో గోల్డ్ మెడల్, రోడ్డు 4 రేస్ (650 మీటర్ల)లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా భాష్యం యాజమాన్యం విజేతగా నిలిచిన విద్యార్థిని అభినందించారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 85 ఫిర్యాదులు అందాయని గడువు లోపు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్లోని పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించా రు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, రూరల్ ఎమ్మార్వో కళ్యాణి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు, గత ఐదు రోజులలో బి అండ్ ఎస్ఎల్ఎ వివిధ కార్యాలయాలలో 325 వినతలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈనెల 31వ తేదీ లోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు చాపలు, ఎగ్స్ బౌల్స్ వితరణ

**శాంతిపురం మేజర్‌న్యూస్:**



మండల పరిధిలోని 23 అంగన్వాడి కేంద్రాలకు సోమవారం పలమనేరు కు చెందిన శ్రీపురం సీతా రామయ్య కు చెందిన ట్రస్ట్ ద్వారా, శాంతిపురం ఐసిడిఎస్ పరిధిలోని శాంతి పురం 4 సెక్టార్ లోని 23 అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న పిల్లలకు చాపలు మరియు పిల్లలు కోడి గుడ్లు తినడానికి బౌల్స్ వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిడిపిఓ కల్పన,సూపర్వైజర్ ద్రాక్షాయణి, అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు అల్పాహారం అందజేత



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:**

చిన్న బజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థు లకు అమ్మబడి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారం అందజే శారు. సోమవారం జరిగిన కార్యక్ర మంలో సంస్థ అధినేత గోపాల్, ఎన్సిసి అధికారి భారతితో 320 మంది విద్యార్థులకు అల్పాహారం, స్విట్, అరటిపండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత గోపాల్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధా, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరపాలకసంస్థ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 27 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 15 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్‌ను కోరారు. లక్ష్మీపురం కూడలిని ప్రారంభించాలని, చెత్త వేయకుండా గేట్ ఏర్పాటు చేయాలని, సచివాలయం రోడ్డు అక్రమణలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు ఫోబ్ ద్వారా కోరారు. కాగా రవీంద్ర నగర్ రెండవ క్రాసులో పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేయాలని, సుబ్బారెడ్డి నగర్ నందు కాలువలు సరిగా లేక మురుగునీరు ఇండ్లలోకి వస్తున్నా యని, హౌసింగ్ బోర్డు కాలనిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, సంజీవనగర్ లోని పెద్ద కాలువ వద్ద గ్రిల్స్ లేక ప్రమాధకరంగా ఉందని, స్కావేంజర్స్ కాలనీ వద్ద ఉన్న చికెన్‌షాప్ వ్యర్థాలు కాలువలో వేయడం వలన ఇబ్బందిగా ఉందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద అనదికారికంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు అపాల ని, సంజయ్‌గాంధీ కాలనిలో అనదికారికంగా నాలుగు అంతస్థుల భవనం నిర్మిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, ప్రకాశం మునిసిపల్ పార్క్ పరిసరాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, సప్తగిరి నగర్ శివశక్తి కళ్యాణ మండపం వద్ద, రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్‌లో తెలుగుగంగ లైన్ వేశారు కనెక్షన్ ఇవ్వలేదని, సుందరయ్య నగర్‌లో గుంతలు పూడ్చి రోడ్లు వేయాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డిఈలు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.



## పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి : కమిషనర్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. పీజీ ఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను క్షేత్రస్థాయిలో విచారించి, పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా ఎస్పీని కలసిన ట్రైనీ ఐపీఎస్ డా.తరుణ్ పహ్వా

**చిత్తూరు (క్రైమ్), మేజర్‌న్యూస్:** 2024 బ్యాచ్‌కు చెందిన డా. తరుణ్ పహ్వా, ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు ఎంపికయ్యారు. ట్రైనింగ్ పూర్తిచేసుకొని 6 నెలల ప్రొబేషనరీ ట్రైనింగ్ నిమిత్తం చిత్తూరు జిల్లాకు వచ్చిన ఆయన సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందించారు.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ ట్రైనీ ఐపీఎస్‌కి పలు సూచనలు చేశారు. ప్రజా సేవకు ప్రాధాన్యం ఇవ్వాలి, చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి, ప్రజల సమస్యలను శ్రద్ధగా విని వేగంగా పరిష్కరించాలి అని సూచించారు.



అలాగే, శిక్షణ కాలంలో ప్రతి విధానాన్ని నేర్చుకుని క్రమశిక్షణతో పనిచేయాలని అన్నారు.డా. తరుణ్ పహ్వా హర్యానా రాష్ట్రంలోని చర్కీ దాద్రీ జిల్లాకు చెందినవారు. 2020లో ఎంబీబీఎస్ చదువు పూర్తి చేసి, 2024లో కు ఎంపికయ్యారు.

## వైకుంఠ ఏకాదశి మహోత్సవం

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం కూనమరాజుపాళెం,నింద్ర మండలం, చిత్తూరు జిల్లా శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం శ్రీ గీతామందిర ఆశ్రమంలో నేడు ఉదయం 6.గం. తిరుమంజనం, విశ్వరూప దర్శనము 9.00గం. 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణ ప్రారంభం 10.30 నుండి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు 11.30 గం. శ్రీ లక్ష్మీ నారాయణ



హెూమం, పూరా?హుతి 12.30 గం. అన్నదానం సాయంత్రం 5.00గం. లక్ష్మీ నారాయణ ఊంజలసేవ రాత్రి 7.30గం. సత్యనారాయణ వ్రతం రాత్రి 9.00 గం. టీటీడీ వారిచే హరికథా కాలక్షేపం జరుగును. కార్యక్రమాలు శ్రీ గీతామందిర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి ఆధ్వర్యంలో జరుగునని తెలిపారు.

## వైకుంఠ ఏకాదశికి కళ్యాణ వెంకన్న ఆలయం ముస్తాబు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** డిసెంబరు 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కళ్యాణ వెకటేశ్వర స్వామి ఆలయం విశేషంగా ముస్తాబయింది. విద్యుత్ దీపాలతో టిటిడి అధికారులు విశేషంగా అనంతరం చేశారు. డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 1.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 1.35 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు. అదేవిధంగా డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందరరేగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్:** కలకత్తా–చెన్నై జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీని ని స్కూటర్ ఢీకొన్న సంఘటనలో స్కూటరిస్ట్ మ ృతి చెందాడు. వివరాల మేరకు మండలంలోని శ్రీధనమల్లి గ్రామానికి చెందిన దమాయి వంశీ ఉపాధి నిమిత్తం వెంకటగిరిలో కాపురం ఉంటున్నాడు. సోమవారం స్వగ్రామానికి వెళ్లే తిరిగి వెంకటగిరికి ద్విచక్ర వాహనంలో తిరుగు ప్రయాణ సమయంలో వాసమ్మ గుడి సమీపం లోని జాతీయ రహదా రిపై వెళుతున్న లారీని బైక్‌పై వెళుతున్న వంశి వెనుక నుండి ఢీకొన్నాడు దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి, ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై అజయ్ కుమార్ ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని పరిశీలించి,గాయపడిన వంశీని చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మ ృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.



## కార్యకర్తలే పార్టీకే పట్టుగొమ్మలు : ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

### – ఉత్తమ కార్యకర్తలుగా 85 మంది

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగదేశం పార్టీకీ కార్యకర్తలే పట్టు కొమ్మలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం,పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు అన్నారు. సోమవారం కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని 4 మండలాల్లో 85 మంది కార్యకర్తలను ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి వారికి ప్రశంస పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి తమ పరిధిలోని కుటుంబాలను యాప్లో అప్లోడ్ చేసినందుకు వారిని




గుర్తించారు.వారికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం ప్రశంసా పత్రాలను అందజేశారు.వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం 18 నెలల్లో చేపట్టిన వివిధ అభివ ృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి పార్టీ అభివృద్ధి కోసం పాటు పడాలని అన్నారు.అనంతరం పార్టీకి విశేష సేవలందించిన వారిని ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి అభినందించి అవార్డులతో సత్కరించారు.

## నేడు కడపల్లిలో గిరిజన వికాసం కార్యక్రమం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కడపల్లి ఎస్టీ హాబిటేషన్లో గిరిజన వికాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుమండల పరిషత్ అభివ ృద్ధి అధికారి బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి, రాయలపేట పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, పెద్దపంజాణి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళి సంయుక్తంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గ్రామంలోని గిరిజన నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కోసం సర్వే నిర్వహించి, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## హెల్మెట్‌పై వాహన దారులకు అవగాహన

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ సూచనలతో చిత్తూరు టూ టౌన్ సీఐ నెట్టికంటయ్య ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నగరంలోని కాజూరు జంక్షన్ వద్ద హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా సిఐ నెట్టికంటయ్య మాట్లాడుతూ...ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యత పై వివరించారు.రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణ నష్టం ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో, హెల్మెట్ ధరించడం ఎంత కీలకమో ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయకూడదని, చిన్న తప్పిదమే ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు.హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాదని, తమ కుటుంబ భవిష్యత్తును కాపాడుకునే బాధ్యతగా భావించాలని సూచించారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ద్విచక్ర



వాహనదారులకు హెల్మెట్‌లు ధరించేలా ప్రోత్సహించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిని నిలిపి, వారికి ప్రమాదాలపై వివరించి, వెంటనే హెల్మెట్ ధరించేలా సూచించారు.నగరంలో రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



## రిమ్స్‌లో ఘనంగా గ్యాస్పెస్ట్ -25

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బైరాగిపట్టెడలోని కొండారెడ్డి 'రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇనార్మేషన్ అండ్ మేనేజ్ మెంట్ సైన్సెస్, (రిమ్స్) లో రెండు రోజుల పాటు జరిగే గ్యాంకోస్టే 2కే25 సదస్సు సోమవారం ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే ప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ విద్యారంగంలో సమూల మార్పులను తీసుకొస్తున్నాయని, వాటి ని చేరుకోవడానికి విద్యార్థులు అదనపు సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొదించుకోవాలని సూచించారు. ఈ గ్యాస్పెస్ట్‌లో విద్యార్థులకు వివిధ ఈవెంట్స్ అవగా యంగేమేమీజర్, ఫైనాన్స్ గేమ్, యాత్రాప్, మార్కెటింగ్ మంత్ర, హెజ్జర్, రోల్ ప్లే, గ్రూప్ డిస్కషన్ తదితర విభాగాలలో విద్యార్థులు రెండురోజులు పాల్గొంటారీని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు చివరి రోజున బహుమతు అంద జేస్తామున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం వై ఆనంద రెడ్డి, విజయ్ రెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఒకటి లోపు ఉపాధ్యాయుల వివరాలు నమోదు చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యా వ్యవస్థలో పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపర చడానికి, భవిష్యత్ ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించడానికి బోధన, బోధనేతర సిబ్బం దితో పాటు పాఠశాలల తాజా సమచారం వెబ్సైట్ల లో నమోదు చేయాలని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల సమా చార వ్యవస్థ (టీఐఎస్), స్కూల్ ఇనార్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎస్ఐఎమ్ఎస్)లలో ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరచాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశించినట్లు ఆయన తెలియజేశారు. ఉపాధ్యాయుల వ్యక్తిగత సమాచారం నవీకరించడం, ఉపాధ్యాయుల టెట్ అర్హత, తాజా విద్యార్హతలు, ఎనమోదు చేయాలని సూచించారు. కాగా సాంకేతిక సమస్యలతో వెబ్సైట్లు విషయంలో సమస్యలు తలెత్తడంతో జిల్లాలో కనీసం ఇప్పటి వరకు 30శాతం పాఠశాలలు సైతం వివరాలను నమోదు చేయలేదు. దీంతో మరో మారు గడువును పొడిగించనున్నట్లు సమాచారం.



## న్యూ ఇయర్ వేడుకలపై సీఐ ఆంక్షలు..

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న యువత ఆనందోత్సాహాల మధ్య కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడానికి నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు సిద్ధపడుతున్న నేపధ్యంలో బుదవారం సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ క్రిష్ణ పిడుగు లాంటి వార్తను ప్రజల మధ్య తీసుకు వచ్చారు. నిబందనలు పాటించి నూతన సంవత్సర వేడుకలును జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలు జరుపు కునేవారు పోలీసుల అనుమతులు తప్పని సరిగా ఉండాలన్నారు. నిబందనలకు కట్టుబడి పోలీసులకు సహకరించాలన్నారు. అంతే కాకుండా నూతన సంవత్సరం వేడుకలు జరుపు నిర్వహించేవారు రాత్రి 10 గంటల తరువాత డిజే. మ్యూజిక్ వాడకూడదని హెచ్చరించారు.



## శివ సన్నిధిలో ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** తమిళనాడు లోని ప్రసిద్ధ తిరువక్కారై శివాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి ఆలయ అధికారులు, వేద పండితులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదల ప్రకారం ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు, స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కాజూరు బాలాజీ, జి.సురేష్, ఎన్ఆర్ఐ రవి, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి అన్నారు. కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ, అడవి ములకలపల్లి గ్రామంలో (రీ సర్వే )రైతులకు అవగాహన గ్రామ సభ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిట్టిబాబు, స్థానిక నాయకులు, రాష్ట్ర మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, యువత అధ్యక్షులు కనకరాజు, తిమ్మప్ప అధికారులు, మహేష్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి వక్కలిగర గౌడు సంఘం అధ్యక్షుడిగా అజయ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ వైసిపి వక్కలిగర గౌడు సంఘం అధ్యక్షుడిగా కుప్పం మండలం, దాసేగౌనూరు పంచాయతీ, బైరప్ప కొట్టాలు గ్రామానికి చెందిన ఎస్.రామప్ప కుమారుడు అజయ్ కుమార్ ఎన్నికైనట్లు వారు తెలిపారు.



రిజనల్ కో– ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ వక్కలిగర గౌడు సంఘం అధ్యక్షుడిగా కుప్పం మండలం, దాసేగౌనూరు పంచాయతీ, బైరప్పకొట్టాలు గ్రామ నివాసి ఆర్.అజయ్ కుమార్ నియమించినట్లు వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం పరిధిలో వక్కలిగర గౌడ సామాజిక వర్గానికి చెందిన వారి సమస్యల పరిష్కారం కోసం పెద్దల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుని అభివృద్ధికి కృషి చేస్తానని సంఘ అధ్యక్షుడు అజయ్ కుమార్ తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయశ్రీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతం లోని కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ చెంగాళ్ళమ్మ ఆలయంలో సోమవారం సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ చేతుల మీదుగా చెంగాళ్ళ క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన సంవత్సరానికి శుభం పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ ఏడాది నియోజిక వర్గం లోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ప్రతి ఒక్కరికి శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీ అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు తిరుమూరు సురకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏ యంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, రైతు సహకార సంఘం అధ్యక్షుడు ఏ.జి. కిషోర్, పెరుమాళ్, మాధవ నాయుడు, సురేష్ నాయుడు, అలవల శ్రీనివాసులు, హరి, అలీబాయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## హథిరాంజీ నూతన ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కండి

– నగర ప్రజలు, ప్రభుత్వం, దాతలు ముందుకు రావాలి
– ఆలయ వ్యవస్థాపకులు బుక్కే శివనాయక్ విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సాక్షాత్తు కలియుగ దైవం వేంకటేశ్వర స్వామివారితో పాచికలాడిన మహానుభావుడు శ్రీస్వామి హథిరాం బావాజీ నూతన ఆలయ నిర్మాణానికి నగర ప్రజలు, దాతలు, ప్రభుత్వం ముందుకు రావాలని ఆలయ వ్యవస్థాపకులు బుక్కె శివానాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వేదాంతపురంలో నిర్మాణ దశలో ఉన్న ఆలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మట్లాడుతూ శ్రీస్వామి హథిరాం బావాజీ నూతన ఆలయ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి సహాయ సహకారాలు అందించాలని కోరారు. హథిరాం బావాజీ వారు కేవలం ఒక మహాసాధువే కాకుండా, త్యాగం, భక్తి, నిరహంకారానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక మహానీయ్యులని తెలిపారు. అటువంటి మహనీయుడి ఆలయాన్ని నిర్మించడం ప్రతి భక్తుడి అదృష్టమని, ఈ పుణ్యకార్యంలో తిరుపతి ప్రజలు, భక్తులు, దాతలు పెద్ద ఎత్తున భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. నూతన ఆలయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి, అవసరమైన సహకారం, అనుమతులు, మౌలిక వసతులు కల్పించి ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యాన్ని త్వరగా పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హథీరాంజీ ఆలయం తిరుపతిలో నిర్మించడంతో శ్రీవారి భక్తులు హథీరాంజీ ఆలయాన్ని సైతం దర్శించుకుని ఆశీస్సులు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందరరేగా 14 కోట్ల బంజారా సమాజం తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు.

## కొత్తపల్లిలో లారీ బీభత్సం

– రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ఢీకొట్టి పరారీ
– సీసీ కెమెరాలతో ట్రేస్ చేసి డ్రైవర్ అరెస్ట్







**గుడిపాల, మేజర్ న్యూస్:** కొత్తపల్లి గ్రామ పరిధిలో ఈ రోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన నేషన్ (65), తండ్రి దేవపచాన్ ఉదయం ఇంటి నుంచి బయలుదేరి ముత్తుకూరు వారి పల్లి వద్ద గోకులం హోటల్‌లో టీ తాగి తిరిగి ఇంటికి వెళ్తూ రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. ఉదయం సుమారు 8.15 గంటలకు, కొత్తపల్లిలోని రఘునాథన్ ఇంటి ముందు, వేలూరు వైపు నుంచి వచ్చిన ఒక లారీ అతివేగంగా, అజాగ్రత్తగా దూసుకొచ్చి నేషన్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనలో నేషన్‌కు తలకు తీవ్ర రక్తదాయం, రెండు చేతులు విరిగిన గాయాలు కాగా, ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సంఘటనతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మృతుడి కుమారుడు బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై తమ సిబ్బందితో హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హైవే పై ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా ప్రమాదానికి కారణమైన లారీని గుర్తించి, డ్రైవర్‌ను అరెస్ట్ చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందరరేగా ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ "అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూకారణంగా ఈ ప్రమాదం జరిగింది. సీసీ కెమెరాల ఆధారంగా లారీ డ్రైవర్‌ను పట్టుకొని అరెస్ట్ చేశాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** బీసీ సంక్షేమ సంఘం ప్రక్షాళనలో భాగంగా సంఘం జిల్లా,నియోజక, మండల,యువజన విభాగాల నూతన ప్రతినిధులను ఎంపిక చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికారప్రతినిధి కల్లూరి నాగరాజు గౌడ్ తెలిపారు.సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంఘం నూతన ప్రతినిధులను ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎం.ప్రవీణ్ తో పాటు సూళ్లూరుపేట జిల్లా అధ్యక్షుడుగా ఇ. యువరాజు నిమించినట్లు తెలిపారు. అలాగే జిల్లా ఉద్యోగ విభాగం అధ్యక్షుడుగా సీ.ఆనంద్, కార్యదర్శిగా జి.విజయలక్ష్మిని ఎంపిక చేసినట్లు తెలిపారు.అలాగే బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడుగా ఆర్. షరీఫ్, జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా రాళ్ల శ్రీనివాసులు నిమితులయ్యారని పేర్కొన్నారు. తిరుపతి నియోజకవర్గం అధ్యక్షుడుగా డీపీ. ఆనంద్, కార్యదర్శిగా ఎం. మునస్వామి,శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షుడుగా బి.బాలాజిలను ఎంపిక చేశామని తెలిపారు.తిరుపతి నగర కార్యదర్శులుగా పి.సుబ్రమణ్యం, బి. మహేష్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా వై. శ్రీనివాసులు,నగర యువజన విభాగం అధ్యక్షుడుగా ఎం.రాజశేఖర్ ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.సంఘ నూతన కమిటీ ప్రతినిధులు రానున్న రోజులలో ఆయా ప్రాంతాలలో సంఘ బలోపేతానికి,బీసీల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ సందరరేగా సంఘ నూతన ప్రతినిధులకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంభం లోకయ్య, మధు మార్పాచార్యలతో కలిసి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నేతలు మునిప్రసాద్,సురేష్ కుమార్, ఎన్.గురవయ్య పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో గేట్ విద్యార్థుల ప్రతిభ









**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇటీవల ఎస్వియూ పరిధిలో ఏప్రిల్ లో జరిగిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో గేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ సైన్స్, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా.త మ్మనేని వెంకటేశ్వర్లు, కళాశాల ఛైర్పర్సన్ పలదుగు విజయ, ప్రిన్సిపల్ ప్రణీత్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులలో ఎ.అనుష్క 8.98, చింతా మేఘశ్రీ 8.71, ఎ. ఎం.జాహ్నవి రెడ్డి 8.63, దుర్గం సుస్మ 8.95, శ్రీదేవి నట్టర్ 8.29, పి.స్వేత 8.03, ముదునూరి వర్షిణి 8.57, రంగనాథన్ నిత్యశ్రీ 8,51, వెల్లూరి సాయి శృతి 7.99, అత్యుత్తమ గ్రేట్ పాయింట్ సాధించిన టాపర్లుగా నిలిచారు. విద్యార్థుల కృషి, పట్టుదల అధ్యాపకుల మార్గనిర్దేశన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.











# సూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ





సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తొట్టంబేడు తహసీల్దార్ భారతి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఫారెస్ట్ ఆఫీసర్ లోకేష్



శ్రీకాళహస్తి నియోజకవర్గం సూర్యదినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ భాను ప్రకాశ్ రెడ్డి

వెదురుకుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో 2026 సంవత్సరం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ ఎల్.పురుషోత్తం. ఆవిష్కరణలో ఏఓ నాగమణి, డిప్యూటీ ఎంపీడీఓ మాధవి, పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారులు నరేష్, వెంకటేష్, కోదండరామిరెడ్డి, బాలసుబ్రమణ్యం, హరిబాబు, చిన్నబ్బారెడ్డి, టైపిస్ట్ రాజేశ్వరి,





సూర్యదినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పెనుమూరు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు, మండలం సింగల్ విండో చైర్మన్ పామూరు శ్రీనివాసులు

## టిడిపి నేత జేబీ నివాసానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం తిరుపతిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేపీ శ్రీనివాస్ నివాసానికి ఆయన ఆహ్వానం మేరకు విచ్చేశారు. జేబీ శ్రీనివాస్ ఇంటిలో డిప్యూటీ స్పీకర్‌కు తేనేటి విందును ఏర్పాటు చేశారు. తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలపై జేబి శ్రీనివాస్ తో సుదీర్ఘంగా రఘురామకృష్ణ రాజు చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని జేబీ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌కు స్వాగతం పలికిన వారిలో శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాఘవ రఘురాం ఎస్వీఎం శ్రీధర్ కాలేషా, ఎయిర్ టెల్ విజయ్, జేబీ యువసేన నాయకులు ఉన్నారు.



## రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపటం శుభపరిణామం

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గంను తిరుపతి జిల్లాలో కలుపుతూ మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసు కోవడం ఎంతో శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలో కలుపుతూ నిర్ణయం తీసు కోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని, ఎన్నోఏళ్లుగా కోడూరు నియో జకవర్గం అభివృద్ధికి దూరంగా ఉందని, ఇప్పుడు తిరుపతి జిల్లాలో కలపడంతో భౌగోళికమౌలిక వసతులు రహదారులు, విద్య ఆరోగ్య పరిశ్రమలు ఉపాధి అవకా శాలు వంటి రంగాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత విద్యా శాఖ మంత్రి నారా లోకేశుల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో వేగ వంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. తిరుపతి జిల్లా కు ఉన్న ఆర్థిక వనరులతో పాటు పరిపాలన పర్యాటక వనరులతో రైల్వేకోడూరు ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో రాబోయే రోజుల్లో దూసుకుపోతోందని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం స్వాగతిస్తూ హర్షం తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పరిశీలించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా టీటీడీ చేసిన ఏర్పాట్లను సోమవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్దకు చేరుకున్న చైర్మన్ భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, సదుపాయాలపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శిలా తోరణం, కృష్ణతేజ విశ్రాంతి గృహాల వద్ద ఏర్పాటు చేసిన టోకెన్ల తనిఖీ కేంద్రంలో తనిఖీ ప్రక్రియను పరిశీలించి భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో భక్తుల కోసం అన్ని ఏర్పాటు సిద్ధం చేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలీసులు, విజిలెన్స్, టీటీడీ యంత్రాంగం సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ వైకుంఠ ద్వార దర్శనాలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓవెంట టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, నరేష్, సీవీఎస్వో మురళీ కృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బ రాయుడు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|



## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో సేవా యజ్ఞం

**గూడూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్స్ సేవ కార్యక్రమాలలో సేవా యజ్ఞం నిర్వహించారు. ఈ సేవా యజ్ఞం అనేది చిగురుపాటి వరప్రసాద్ మేధోమానస భావన .. దీనికి మొదటి సారిగా కొన్ని వేలమందికి ప్రయోజనం కల్పించి వాస్తవ రూపం కల్పించింది. ఈ యజ్ఞంలో భాగంగా 150 మంది పేదలకు నాణ్యమైన దుప్పట్ల పంపిణీ, స్వయంవుపాధికి రెండు కుట్టుమిషన్ల పంపిణీ,100 మంది స్టూడెంట్స్ కు యస్.యస్.సి పబ్లిక్ పరీక్షల బుక్స్ పంపిణి, ఉచిత కుట్టు శిక్షణ పొందిన 30 మంది మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానం 150 మంది వికలాంగులకు అన్నదానాలు, 100 చెట్ల/ మొక్కల నాటడం కల్చరల్ ప్రోగ్రామ్‌లో భాగంగా రంగోలి పోటీలు, పిల్లలచే డాన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్ లు పిడిజి అమృతవల్లి, జ్యోత్స్న, పిడిజి సురేష్ , పిడిజి డియస్ కుమార్, లైనిజంలో 40 సంవత్సరాలు పైగా కొనసాగుతున్న సీనియర్ లయన్ సంతోష్, భాస్కర్, యస్.యస్.వి రామ్మోహన్, చంద్రశేఖర్ రెడ్డిలకు, రామానుజంకి, గూడూరు టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ యం శ్రీనివాస్ యాదవ్, అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ యంజెయఫ్ వై గురునాథం, వెంకయ్య, ప్రభాకర్, తనూజ్ జోన్ చైర్ పర్సన్స్ టి శ్రీరంజని, పి.శ్యాంకుమార్ కు మాస్టర్స్ ఆఫ్ సెరెమొనీస్ టి.కృష్ణకుమార్, రీజియన్ సెక్రటరీ కె ఆదిశేషారెడ్డిలకు, హాజరైన అన్ని లయన్స్ క్లబ్బుల పియస్ టి లు లయన్ మిత్రులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు గ్రామంలోని శంకరన్ గిరిజన కాలనీలో మృతి చెందిన పెరిమి మస్తానమ్మ కుటుంబానికి మట్టి కార్యక్రమాల కోసం మాజీ పెంచలకోన ఆలయ ట్రస్ట్ చైర్మెన్ తానంకి నానాజీ ఆర్ధిక సాయం చేశారు. సోమవారం ఉదయం ఆ కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించడం జరిగింది. పై కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకంటిచే విద్యార్ధులకు అల్పాహారం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్ధులకు అల్పాహారం అందచేశారు. సోమవారం సీనియర్ రొటేరియన్ శ్రీకంటి రామ్మోహనరావు దాత ృత్వంతో పదో తరగతి విద్యార్థినిలకు అల్పాహారం అందజేశారు. ఈ సందఠరేగా క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను కనబరిచి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ అల్పాహారమును మూడు రోజుల పాటు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. మరికొందరు దాతలు కూడ ముందుకు వచ్చి అల్పాహారం కార్యక్రమాన్ని కొనసాగేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఘవరెడ్డి, సీనియర్ రొటేరియన్ పిఎమ్ రావు, వాసు గౌడ్, నందిమండలం కృష్ణంరాజు, చోళవరం గిరిబాబు, కోదండ రామయ్య, బొమ్మిడి శ్రీనివాసులు, హెచ్‌ఎం యానాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనవరిలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జనవరి నెలలో జరుగనున్న విశేష ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.

శ్రీ బలరామకృష్ణ స్వామి ఆలయంలో: జనవరి 1, 28వ తేదీలలో రోహిణి నక్షత్రం సందర్భంగా శ్రీ కృష్ణ స్వామివారికి రాత్రి 7 గంటలకు తిరుచ్చి ఉత్సవం జరుగనుంది. జనవరి 2, 9, 16, 23, 30వ తేదీలలో శుక్రవారం సందఠరేగా సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించనున్నారు. జనవరి 10న హస్తా నక్షత్రం మరియు జనవరి 15న సంక్రాంతి సందఠరేగా శ్రీ సూర్యనారాయణస్వామి సాయంత్రం 5 గంటలకు తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. జనవరి 19న ఉత్తరాషాడ నక్షత్రం సందఠరేగా శ్రీపద్మావతి అమ్మవారు సాయంత్రం 6.45 గంటలకు గజ వాహనంపై భక్తులను కటాక్షిస్తారు. జనవరి 25న రథ సప్తమి సందఠరేగా అమ్మవారు ఉదయం 7 నుండి రాత్రి 9.30 గంటల వరకు ఏడు వాహనాలపై దర్శనమిస్తారు. జనవరి 25న రథ సప్తమి సందఠరేగా శ్రీ సూర్యనారాయణస్వామి ఉదయం 6 గంటలకు అశ్వ వాహనంపై భక్తులను కటాక్షిస్తారు. ౖజనవరి 24న ఉత్తరాభాద్ర నక్షత్రం సందఠరేగా శ్రీ సుందరాజస్వామివారు సాయంత్రం 6 గంటలకు తిరుచ్చి వాహనంపై భక్తులను అనుగ్రహిస్తారు.

## ఉత్తమ కార్యకర్తలుగా 11వ క్లస్టర్ నాయకులకు అవార్డులు

**కుప్పం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందఠరేగా, పార్టీ అధిషా'నం పిలుపు మేరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం నిర్వహణలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మార్గదర్శకత్వంలో, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పి.కే.ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుల సహకారంతో నియోజకవర్గ పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంకితభావంతో పనిచేసిన పలువురు నాయకులను ఎన్నుకొని ఉత్తమ కార్యకర్తలుగా అవార్డులను ప్రధానం చేశారు. సోమవారం ఉదయం కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు 85 మందికి ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పి కే యం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ల చేతుల మీదగా ఈ అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా 11వ క్లస్టర్ పరిధిలోని క్లస్టర్ ఇంచార్జి కన్నన్ తోపాటు యూనిట్ ఇంచార్జీలు ఎస్.కె. నభి, ముఖేష్, బూత్



ఇంచార్జీలు ఉమాశంకర్, సుభాన్ బాబు, ప ృద్వి, ప్రకాష్, మోహన్‌లను అవార్డులను అందుకున్నారు. ఈ సందఠరేగా 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ మాట్లాడుతూ ఈ అవార్డు నా వ్యక్తిగత విజయమే కాదు, మా క్లస్టర్ పరిధిలోని ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త కష్టానికి లభించిన గౌరవమని, ఈ అవార్డును మా కార్యకర్తలందరికీ అంకితం చేస్తున్నాను అని తెలిపారు. కార్యక్రమం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.

## అఖిలభారత సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు జరుగునున్న సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుంద అన్నారు. నాయుడుపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ నుండి మార్కెట్ సెంటర్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడారు.1970లో ఏర్పడిన సిఐటియు 70 తర్వాత రెండవ దశ కార్మిక ఉద్యమంలో సిఐటియు పాలకవర్గాల నుంచి తీవ్రమైన నిర్బంధాన్ని ఎదుర్కొందన్నారు. నిర్బంధ నుంచి సిఐటియు దేశంలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించిందని తెలిపారు.1974లో చారిత్రాత్మక రైల్వే పోరాటాన్ని నిర్వహించి,కాంట్రాక్టు కార్మికులు రద్దు చట్టం నుంచి వలస కార్మికుల చట్టం వరకు హక్కులతో కూడిన అనేక చట్టాలను సాధించిందని చెప్పారు.1991 తరువాత సరళీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ ఛాంపియన్‌గా నిలిచిందని అన్నారు. జాతీయ సమ్మెలలో చురుకైన పాత్ర నిర్వహించిందని తెలిపారు.ఈ మహాసభను కార్మిక,కర్షక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి సతీష్ మాట్లాడుతూ బండికి అన్ని పేపర్లు ఫోర్సులో ఉన్న బండి కండిషన్లో ఉన్న ప్రభుత్వ రాబడి కోసం పోలీసులు అనేక రకమైన కేసులు పెట్టి ఫైన్ లు వేస్తూ డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు



షేక్ కాలేషా, శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులకు ఆప్కాస్ లో లేని కార్మికులను అప్కాస్ లో చేర్చి,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. 1987 నుండి ఇప్పటివరకు పెర్మనెంట్ కానీ కార్మికులను ప్రభుత్వం గుర్తించి వారిని పెర్మనెంట్ చేయాలని కోరారు. డ్యూటీలో చనిపోయినటువంటి కార్మికుల కుటుంబ సభ్యులను ఆప్కాస్ లో తీసుకోవాలని,నల్ల చట్టాలను రద్దు చేయాలని,లేబర్ కోర్స్ రద్దు చేయాలని అన్నారు ఎస్.కె అబ్దుల్లా మాట్లాడుతూ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,పరిశ్రమలలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఉద్యోగ భద్రత,కనీస వేతనం,పిఎఫ్ వి ఎస్ ఐ,బోనస్,అరియర్స్ సేఫ్టీ పరికరాలు ఇవ్వాలన్నారు.ఈ సమస్యలపై లేబర్ అధికారులు పరిశ్రమలపై తనిఖీలు నిర్వహించి చట్ట ప్రకారం రావలసిన రాయితీలన్నీ ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, ముని రాజా,రామచంద్రయ్య, శ్రీధర్, పలువురు సిఐటియు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపురూపమైన వేడుకలు. అభాగ్యులు చెంత

### – ఒకే రోజు తండ్రీ కూతురు జన్మదినం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నేటి యాంత్రిక జీవనంలో పుట్టినరోజు వేడుకలంటే హెూటళ్లు, కేక్‌లు, ఆరాటాలకు మాత్రమే పరిమితమ వుతున్నాయి. కానీ, శ్రీకాళహస్తికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అన్నలూరు శ్రీకాంత్ మాత్రం తన పుట్టిన రోజుతో పాటు తన ముద్దుల కుమార్తె మోనశ్రీ జన్మదినాన్ని అభాగ్యులు చెంత జరుపుకుని ఒక గొప్ప సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. విశేషమేమిటంటే. తండ్రి శ్రీకాంత్, కుమార్తె మోనశ్రీ పుట్టినరోజు ఒకే రోజు కావడంతో, ఈ అరుదైన సందరాన్ని ఆదర్శవంతంగా మార్చుకోవాలని అన్నలూరు శ్రీకాంత్, మాధురి దంపతులు నిర్ణయించు కున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో ఎన్టీఆర్ ఉద్యానవనం సమీపంలో ఉన్న నిరాశ్రయులు ఆశ్రమంలో ఆశ్రమవాసుల మధ్య కేక్ కట్ చేసి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలొ వారికి స్వయంగా విందు భోజనం వడ్డించి, వారి ముఖాలల్లో చిరునవ్వులు నింపారు. అన్నలూరు శ్రీకాంత్ కు ప్రముఖ సంఘం సేవకులు యల్లంపాటి కోటేశ్వరబాబు స్వయానా మామ కావడం విశేషం. అన్నలూరు శ్రీకాంత్ కు యల్లంపాటి కోటేశ్వరబాబు ఆశీస్సులు మెండుగా ఉన్నాయి.

**సేవలో ఉపాధిలో మేటి:** శ్రీకాళహస్తి ప్రాంతంలో రుచికి, శుచికి మారుపేరుగా నిలిచిన సింహపురి దాబా ఇటీవల ప్రారంభించిన బ ృందావనం రూఫ్ టాప్ రెస్టారెంట్ ద్వారా శ్రీకాంత్ వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేశారు. కేవలం లాభాపేక్షే ధ్యేయం కాకుండా, తన రెండు సంస్థలు ద్వారా సుమారు 46 మంది కార్మికులకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తూ ఎన్నో కుటుంబాలకు అన్నదాతగా నిలుస్తున్నారు. వ్యాపారంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ. సామాజిక బాధ్యతను మ రువకుండా నిరాశ్రయులు మధ్య జన్మదినం జరుపుకోవడం పట్ల పట్ట ణం ప్రజలు, సామాజిక వేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆత్మీయ వేడుకలల్లో ఆశ్రమ నిర్వాహకులు యువకిషోర్, శ్రీకాంత్ , మాధురి దంపతులూ బంధుమిత్రులు పాల్గొన్నారు. అభాగ్యులు ఆశీస్సులు



అందుకోవడం తమకు లభించిన అతిపెద్ద పుట్టినరోజు బహుమతి అని ఈ సందఠరేగా అన్నలూరు శ్రీకాంత్ భావోద్వేగంతో తెలిపారు.

## శ్రీ వాణి, శ్రీ పద్మావతి డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

**పలమనేరు మేజర్‌న్యూస్:** 2025 జూన్ లో జరిగిన డిగ్రీ ప్రథమ సంవత్సరం రెండోవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీవాణి, శ్రీ పద్మావతి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు



అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల కరస్పాండెంట్ కె .క ృష?మూర్తి రెడ్డి తెలిపారు.ఈ ఫలితాలలో బిఎస్సి కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూప్ నుండి వర్షిత (97 )శాతం బీసీఏ గ్రూపు నుండి ఆఫ్రా (91 )శాతం హాసిని( 90 )శాతం బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ నుండి సమీనా (96) శాతం నందిని( 93) శాతం.హర్షిత (92 )శాతం నీరోష( 90) శాతం బిఎస్సి హార్టికల్చర్ నుండి భావన( 96 )శాతం శిరీష( 96) శాతంమేరీ మ ృదుల( 93) శాతంస్పూర్తి( 93 )శాతం ధనలక్ష్మి (93 )శాతం సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో మా కళాశాల నుండి డిస్టెన్స్ 79 మందికి ప్రథమ శ్రేణిలో 87మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి కారకలైనటు వంటి అధ్యాపక బ ృందంను విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.పి.శ్రీవాణి అభినందించారు.



## నందమూరి అభిమానులను అవమానించడమే లక్ష్యమా ?

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పాలకులు వాసనను నరనరాన జీర్ణించుకొని ఇంకా నందమూరి - నారా వ్యతిరేక ప్రవర్తనతో కొందరు అధికారులు నందమూరి అభిమానులను అవమానించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ప్రముఖులు విచ్చేసే సమాచారాన్ని ధర్మకర్తలకు తెలియజేయడంలో ఆలయ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యం చూపుతున్నారని, ఈరోజు నందమూరి ఆడపడుచు వసుంధర శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన సమాచారం తెలియకపోవడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు తీవ్రమైన ఆవేదనను వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు విచ్చేసే నందమూరి, నారా కుటుంబీకులు సమాచారాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు, ఎన్డీయే కూటమి నాయకులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి పద్దెనిమిది నెలలు గడిచినా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొందరు అధికారులు ఒంటెద్దు పోకడలతో ఎన్డీయే కూటమి నాయకులు ప్రజాహిత సమస్యలను పరిష్కరించమని ప్రాధేయపడినా బేఖాతరు చేయడం జరుగుతున్నదని, త్వరలోనే స్థానిక శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ద ృష్టికి ఇటువంటి సమస్యలను తీసుకెళ్ళి తమ ఆత్మగౌరవం కాపాడుకుంటామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు పౌర హక్కుల దినోత్సవం

**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండలంలో షెడ్యూలు కులములు, తెగల ప్రజల పట్ల అస్పృశ్యత, అత్యాచారములు నిరోధించుటకు పర్యవేక్షణ సంఘం యొక్క సమావేశము 31.12.2025వ తేదీన 10.30 గంటలకు తహశీల్దార్ ప్రకాష్ బాబు అధ్యక్షతన బోయనపల్లె ఎస్ సి కాలనీ నందు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం....

**- వన్ టౌన్ సిఐ మహేశ్వర**

**చిత్తూరు(క్రైమ్) మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ సూచనలతో చిత్తూరు వన్ టౌన్ సీఐ మహేశ్వర ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పిసిఆర్ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు మరియు హెల్మెట్ ధరింపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వన్ టౌన్ సిఐ మహేశ్వర సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని సీఐ మహేశ్వర వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, తప్పు దారిలో ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. వాహనాల తనిఖీల సందరరేగా అవసరమైన పత్రాలు లేని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, హెల్మెట్ ధరించని వారిని అవగాహనతో చైతన్యపరిచారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## కుప్పం ఆర్డీవో ను కలిసిన బహుజనసేన బృందం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ఘనంగా బీసీల ప్రతిఘటన హక్కుల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలియజేయడం జరిగిందని బహుజనసేన నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ విషయం పై బహుజనసేన జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక కమిషన్‌తో బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం దామాషా ప్రకారం అందాలి అని.. బీసీ జన గణన పూర్తి అయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో బీసీ బిల్లు తీర్మానం చేయాలి. బహుజన సేన స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని.. ఎన్నికలకు ముందే బీసీల కుల గణన చేపట్టి రిజర్వేషన్ శాతాన్ని





పెంచాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 340 ద్వారా వెనుకబడిన తరగతులకు న్యాయం చేసే దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను ప్రక్క రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్ల కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని అందుకు తగు చర్యలు తీసుకోవాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతుల సామాజిక-ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలి.. ఈ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, జిల్లా నాయకులు కుమార్, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ కుమార్ నియోజకవర్గ అధికార ప్రతినిధి వేణు, శాంతిపురం మండల అధ్యక్షులు జయచంద్ర, శాంతిపురం మండల అధికార ప్రతినిధి మంజునాథ్, అంబేద్కర్ అభిమానులు బహుజనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంటీఎస్ ఉపాధ్యాయులను ఆదుకోండి

**-వైఎస్ఆర్ సీపీ ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులు సోమనాథ్ రెడ్డి**



**పలమనేరు మేజర్ న్యూస్:** దాదాపు 25 ఏళ్ల సర్వీసు కోల్పోయిన 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం మానవతాద ృకథంతో ఆదుకోవాలని జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులు ఎన్. సోమచంద్రారెడ్డి కోరారు. 2008,1998 డీ.ఎస్సి అభ్యర్థులతో కలిపి 6,265 మందికి ఉద్యోగాలిచ్చి వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకొన్నదన్నారు. గత టీడీపీ అధికారంలో ఉన్న ప్పుడు వ్యవహరించిన తీరుతో తీవ్రంగా నష్టపోయిన 1998, 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఇప్పుడు కనీస న్యాయం జరగలేదన్నారు. ఈ రెండు డీఎస్సీల్లో అర్హులైన 6,285 మంది అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన వైఎస్ జగన్ ప్రభుత్వం వారిని ఆదుకున్నదన్నారు. వారిని మినిమం టైం స్కేల్ (ఎంటీఎస్) టీచర్లుగా నియమించి న్యాయం చేసిందన్నారు. ఆయన ఇంకనూ మాట్లాడుతూ..... 1998 డీఎస్సీ అభ్యర్థుల్లో చాలా మంది గతేడాది రిటైరయ్యారు. వారికి కనీస పెన్షన్ ను అమలు చేయకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయి. రూ.32 వేల కనీస వేతనంతో పేరుకే ఎంటీఎస్ టీచర్ అయినా.. వారికి గానీ, వారి కుటుంబసభ్యులకుగానీ సామాజిక పెన్షన్ లు కూడా ఇవ్వడంలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచగా, ఎంటీఎస్ వారిని మాత్రం 60 ఏళ్ల వరకే కొనసాగిస్తున్నారు. దీంతో ఎంటీఎస్ లు అన్ని విధాలుగా నష్టపోతున్నారు. 2008 డీఎస్సీలో అర్హులైన 2,193 మందిని 2021లోను, 1998 డీఎస్సీలో అర్హులైన 4,072 మందిని 2023 ఏప్రిల్ లో ఎంటీఎస్ లుగా ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా నియమించింది. ఈ 6,285 మందికి 60 ఏళ్ల వరకు ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించారు. పోస్టింగ్ మాత్రమే ఎంటీఎస్.. కానీ అర్హతలు, బోధన బాధ్యతల్లో రెగ్యు లర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం 2008 డీఎస్సీ అభ్యర్థులు సర్వీసులో కొనసాగుతున్నారు.

**ఉద్యోగాలలో రిటైర్డ్ అయిన 1500 మంది**

రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచినా, 1998 ఎంటీఎస్ లకు మాత్రం పెంపు వర్తింపజేయలేదు. దీంతో ఇప్పటికే 1500మంది రిటైర్ అయ్యారు. కాగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం 1998 ఏంటిఎస్ ఉపాధ్యాయులు సుమారు 330మంది పనిచేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో అంగన్వాడీలు, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేసింది. వారి సర్వీసు ఆధారంగా కొంత మొత్తం నగదు ఇచ్చే ఏర్పాట్లు చేసింది. కానీ ఎంటీఎస్ టీచర్లకు మాత్రం ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా పోయింది. కనీసం సామాజిక భద్రత పెన్షన్ కూడా ఇవ్వడం లేదు. తమ కుటుంబాల్లోని వారికి కూడా ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం లేదని రిటైరైన 1998 ఎంటీఎస్ టీచర్ల ఆవేదన వర?నాతీతమన్నారు. చంద్రబాబు ప్రభుత్వ తీరుతో దాదాపు 25 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసును కోల్పోగా, ఇప్పుడు పెన్షన్ లేకుండా పోయిందన్నారు. డీఎస్సీలో ఉద్యోగాలు సాధించినా నాటి ప్రభుత్వ తీరుతో అవకాశం కోల్పోయినా, జగన్ ప్రభుత్వం ఎంటీఎస్ గా అవకాశం కల్పించి ఆదుకుందని చెప్పారు. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం 1998 ఏంటిఎస్ టీచర్ లను ఆదుకొని ఆర్థికభద్రత కల్పించాలని ఆయన కోరారు.

## మదర్ తెరిసా విద్యార్థుల ప్రభంజనం




**పలమనేరు మేజర్ న్యూస్:** 28వ తేదీ విడుదలైన ఎస్ వి యూనివర్సిటీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలలో మదర్ తెరిసా కళాశాల విద్యార్థులు బీసీఏ నందు ఎన్.బి సుహిత శ్రీ( 9.13)టి. నసీరాబాను( 9.08) పి. శృతి (9.05) ఆర్. మేఘన(9.03) కె.సత్య(8.95) బీకాం నందు ఆర్.అక్షయ( 9.40) ఎస్. పావని( 8.94)బీ. బీ. ఏ నందు ఎస్. సారా ఫాతిమా(9.19) బీ. ఏం జ్ఞాన ప్రసన్న(8.91) బీఎస్సీ నందుఏ. నందిని(8.89) జిఎస్ జిపిఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. బీ సి. ఏ,బీ బీ ఏ, బీఎస్సీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ నందు220 డిక్షన్ లో 128 ప్రథమ శ్రేణి నందు ఉత్తీరు?లైనరని కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మధుసూదనరావు తెలిపారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, అడ్వైజర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, వారిని అభినందించారు.

# న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

## హెూటల్,రెస్టారెంట్ లో పార్టీలకు అనుమతి లేదు
## అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్య కలాపాలు జరిపితే కఠిన చర్యలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని యువత ప్రజలు రేపు రాబోతున్న కొత్త సంవత్సరం వేడుకలకు పోలీస్ శాఖ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై కె.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ మండల పరిధిలోని హెూటల్ లో రెస్టారెంట్ లో కొత్త సంవత్సరం వేడుకలకు అనుమతి లేదన్నారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ తప్పనిసరని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. తిరుపతి జిల్లా అంతటా 30- పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించి తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే వారు రాత్రి 10 గంటల తర్వాత మ్యూజిక్ సిస్టమ్ వాడరాదని తెలిపారు. కట్టుదిట్టంగా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు. పోలీసులకు సహకరించాలని తెలిపారు.

# పుత్తూరు చర్చి ఆస్తులు అమ్మే హక్కు ఎవరికీ లేదు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరులోని చర్చి కాంపౌండ్లోని ఆస్తులను అమ్మే హక్కు రాయలసీమలోని రెండు క్రైస్తవ సంఘాలకు లేదని చర్చి పాస్టర్ ఏ. బాబు తెలిపారు. ఆదివారం చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవిందపాళెం రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెంబర్ 238/3లో 5.28 ఎకరాల్లో లూథరన్ చర్చి ఆస్తులు విస్తరించి ఉన్నాయని వెల్లడించారు. రాయలసీమలోని దక్షిణాంధ్ర లూథరన్ సంఘం 2001లో అంతర్గత విభేదాలతో రెండుగా విడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ క్రయ విక్రయాలపై హైకోర్టులో సీఆర్పీ నెంబర్ 1147/2012 నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కొనసాగుతోందని వివరించారు. అయినా ఓ గ్రూపుకు చెందిన వారి నుంచి పుత్తూరు పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు స్థానిక చర్చి కాంపౌండ్లోని 1.98 ఎకరాల స్థలాన్ని అక్రమంగా కొనుగోలు చేశారని తెలిపారు. ఇలా అక్రమ కొనుగోలుకు పాల్పడిన వారు ఆదివారం సదరు స్థలాన్ని ఆక్రమించడానికి రాగా తాము అడ్డుకొన్నట్లు తెలిపారు. క్రైస్తవ ఆస్తుల పరిరక్షణకు అధికారులు, స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో కృష్ణసముద్రం పాస్టర్ జె. జాన్సన్, నందిమంగళం పాలు. భీమునిచెరువు కె.యాకోబ్, పచ్చికాపలం ఎం. ధర్మదొరై, నింద్ర శరతాబాబు పాల్గొన్నారు.

## పనబాక లక్ష్మిని కలసిన టిడిపి జిల్లా కార్యదర్శి జే.డబ్ల్యు.విజయ్ కుమార్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలుగా మొదటిసారి టిడిపి పార్లమెంట్ కార్యాలయానికి విచ్చేసిన పనభాక లక్ష్మీని పార్లమెంటు జిల్లా కార్యదర్శి జె డబ్ల్యూ విజయ్ కుమార్, టిడిపి నేత కందాటి సురేష్ రెడ్డి లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఆమె నాయకత్వంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# సీడ్ క్యాపిటల్‌పై అవగాహన కార్యక్రమం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని స్త్రీ శక్తి భవనం నందు సీడ్ క్యాపిటల్ ఉద్దేశ్యంపై అవగాహన కార్యక్రమంను ఎ.పి.యం హేమమాలిని ఆధ్వర్యంలో సీసీలు,విఓఏ,సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పేదరికం నుండి బయట పడేందుకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రెన్యూవర్లుగా తయారు కావాలని కోరారు. చిన్న స్థాయిలో గ్రామాలలో తినుబండారాలు ప్రారంభించిన ఫుడ్ ప్రాసెసింగ్ లబ్ధిదారులకు వ్యాపారాలు విస్తరించుకునేందుకు వారికీ మెలుకువలు తెలియచేసారు. సీడ్ క్యాపిటల్ ఇప్పటికే పొందిన వారు పాన్ కార్డు సమకూర్చుకొని,ఉద్యమీ ఆధార్,ఎఫ్ ఎస్ ఎస్ ఎ సర్టిఫికెట్ పొందిన వారికి బ్యాంకులు రాయితీ సహాయం అందిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వే రైతుల పై అవగాహన.



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని అడవి ములకల పల్లిలో రీసర్వే పై రైతులకు రెవెన్యూ అధికారులు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. గతంలో భూ సర్వే సందర్భంగా ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని రీ సర్వేలో రైతుల సమక్షంలో సరి చేస్తామన్నారు. రీ సర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దార్ చిట్టిబాబు కోరారు. గతంలో నిర్వహించిన రీసర్వేపై రైతుల నుంచి అనేక ఫిర్యాదులు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని టీడీపీ నేత మణి కోరారు.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం.. సిఐ మహేశ్వర



**చిత్తూరు క్రైమ్:** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు డిఎస్పీ సాయి నాథ్ సూచనలతో చిత్తూరు వన్ టౌన్ సీఐ మహేశ్వర ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పిసిఆర్ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు మరియు హెల్మెట్ ధరింపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వన్ టౌన్ సిఐ మహేశ్వర సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని సీఐ మహేశ్వర వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం, తప్పు దారిలో ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. వాహనాల తనిఖీల సందర్భంగా అవసరమైన పత్రాలు లేని వాహనదారులకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, హెల్మెట్ ధరించని వారిని అవగాహనతో చైతన్యపరిచారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుంధతి వాడ సీసీ రోడ్డు కు పచ్చ జెండా

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని తల్వాయిపాడు గ్రామంలో ఉన్న అరుంధతి వాడ సీసీ రోడ్డు కు పచ్చ జెండా ఊపి నిర్మాణం చేపట్టామని నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు ఎన్నో ఏళ్లుగా లేని సీసీ రోడ్డు నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. 270 మీటర్లు పొడవు, 10 లక్షల రూపాయలు గ్రాంట్ తో మన కూటమి ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. దీంతో గ్రామంలోని ప్రజలు అనందంతో హర్షం వ్యక్తం చేసారు.





## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న
# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హైదరాబాదు నుండి ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు టిడిపి నాయకులు మంత్రి అచ్చం నాయుడు, పయ్యావుల కేశవ్, తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** అఖిలభారత సిఐటియు మహాసభలు డిసెంబర్ 31 వతేదీ నుంచి



జనవరి 4 వతేదీ వరకు విశాఖలో జరుగు తాయని సంఘం నేతలు తెలిపారు. భారత సిఐటియు మహాసభలను జయప్రదం చేయా లని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య పిలుపునిచ్చారు. సిఐటియు అఖిల భారత మహాసభలకు సంఘీభావంగా సోమవారం పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వ హించారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ మెడలు వంచేందుకు కార్మికులంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. నాయకులు గంధం మణి, కుమార్, వెంకటేష్, వేణు, సుబ్రమణ్యం, ప్రసాద్, గురునాధం, సీ.గురవయ్య పాల్గొన్నారు.

## వికృతి మాల సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం వికృతమాల శ్రీ సంతాన సంపద శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ స్తులు, గ్రామ పెద్దలు, తెలుగు యువత అధ్యక్షుడు హేమాక్షి రాయల్, చేపట్టారు. రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పేడు సీఐ బి శ్రీకాంత్ రెడ్డి సిబ్బంది, భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు ఎలాంటి ఒత్తిడికి సంఘర్షణకు భయానికి లోను కాకుండా ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## గూడూరులో అంబరాన్నంటుతున్న సంబరాలు

### భవిష్యత్‌కు దర్పణం... ఎంఎల్‌ఏకి ధన్యవాదాలు- సర్వత్రా హర్షం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. సోమవారం నిర్వహించి మంత్రి వర్గ ఉపసంఘం భేటీలో ఎట్టకేలకు నిర్ణయం తీసుకోవడంతో గూడూరు పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్త చేస్తున్నారు. నియోజకవర్గాన్ని గూడూరులో కలపకుంటే రాజకీయంగా అయినా దూరం అవుతాను తప్పించి ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలంటూ ఎంఎల్ఏ అధిష్టానంకి గట్టిగా సూచించారు. దీంతో అధిష్టానం కూడ నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోక తప్పలేదని సమాచారం. దీనికితోడు యువ నాయకుడు నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్రలో నియోజకవర్గ ప్రజలకు గట్టిగా హామీ ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం నియోజకవర్గ ప్రజలకు ఇదే రకమైన హామీని ఇవ్వడంతో ఎంఎల్ఏ దీనిపై గట్టి నమ్మకంతోనే ఉంటూ వచ్చారు. ఎట్టకేలకు గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ జిల్లాలు పునర్విభజన చేయడంపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో తరాలుగా గూడూరు ప్రాంతానికి నెల్లూరుతో ఉన్న అనుబంధానికి గుర్తుగా అధిష్టానం నిర్ణయం తీసుకోవడం విశేషం. అయితే ఈ విభజన భవిష్యత్ పునర్విభజన ఇపుడే సాకారం అవుతుందన్న అభిప్రాయం ఆయా వర్గాల్లో వ్యక్తం అవుతోంది. నియోజకవర్గాల పునర్విభజన సమయంలో కొత్తగా నాయుడుపేట, రాపూరు నియోజకవర్గాలు ఆవిర్భవించే అవకాశం ఉందని అపుడు వాకాడు, చిట్టమూరు నాయుడుపేట నియోజకవర్గ పరిధిలోకి వస్తాయని పేర్కొంటున్నారున. అదే విధంగా ప్రస్తుతం నెల్లూరులోనే ఉండనున్న సైదాపురం, కలువాయి మండలాలు కొత్తగా ఏర్పడనున్న రాపూరు నియోజకవర్గంలోకి వస్తాయని పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత నియోజకవర్గ విభజనపై మిశ్రమ స్పందన వినిపిస్తున్నాయి. మరరోపక్క ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ మాత్రం వాకాడు, చిట్టమూరు మండలాలను నెల్లూరు జిల్లాలోనే రలిపి ఉంచేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెల్సింది. నియోజకవర్గాన్ని రెండుగా విభజించడంపై నియోజకవర్గానికి ఉన్న చరిత్ర దృష్ట్యా ఒకొంత అసంతృప్తి వ్యక్తం అవుతోంది. నల్లపురెడ్లు, నేదురుమల్లి వర్గాలకు పుట్టనిల్లు అయిన గూడూరు నియోజకవర్గం నేడు రెండు వేర్వేరు జిల్లాలకు బదలాయించ బడుతున్నాయి. ఇదే సమయంలో ఆ రెడండు మండలాల ప్రజలు పెద్ద ఎత్తున తిరుపతి జిల్లాలోనే ఉంచాలంటూ అధిష్టానానికి విన్నవించుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా గూడూరు నియోజకవర్గ ప్రజలు గత నాలుగన్నర సంవత్సరాలుగా పడిన ఇబ్బందులకు పుల్‌స్టాప్ పడనుంది. ప్రధానంగా ఈ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల ఉద్యోగులు నెల్లూరు చేరికపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కు అన్ని వర్గాల ప్రజలు ధన్యవాదాలు తెలియచేస్తున్నారు. ప్రభుత్వం గెజిట్ విడుదల అనంతరం గూడూరులో భారీ సంబరాలకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

## డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండికి 50 వినతులు

### సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎపిఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించిన "డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి" కార్యక్రమం ద్వారా 50 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను విన్నవించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో జాప్యం, విద్యుత్ లైన్ మార్పు, లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, బిల్లింగ్ తదితర సమస్యలు వీటిలో వున్నాయి. వినియోగదారుల సమస్యలపై సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. దీరకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ఆయా జిల్లా స్థాయిల్లో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 గం.ల నుంచి 9:30 గం.ల వరకు "డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ సంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

**విద్యుత్ బిల్లుల వసూలుకు ప్రాధాన్యం...** ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో మంగళవారం జరుగనున్న "కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమంలో విద్యుత్ సమస్యల పరిష్కారంతోపాటు విద్యుత్ బిల్లుల వసూళ్లకు కూడా సిబ్బంది ప్రాధాన్యత నివాలని ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివ శంకర్ లోతేటి సూచించారు. నెలాఖరు కారణంగా విద్యుత్తు బిల్లుల వసూళ్ల శాతం తగ్గకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(టెక్నికల్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్(ఎఫ్ఎసి) కె. రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకి రామ్, జె. రమణా దేవి, కె. ఆదిశేషయ్య, యం. మురలీకుమార్, యం, ఉమాపతి, జనరల్ మేనేజర్లు కృషా?రెడ్డి, రామచంద్ర రావు, చక్రపాణి, సురేంద్ర రావు, భాస్కర్ రెడ్డి. జగదీష్, ప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో గేట్ విద్యార్థుల ప్రతిభ





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల ఎస్వియూ పరిధిలో ఏప్రిల్‌లో జరిగిన డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో గేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ సైన్స్, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాల చైర్మన్ డా.తమ్మమనేని వెంకటేశ్వర్లు, కళాశాల చైర్పర్సన్ పలడుగు విజయ, ప్రిన్సిపల్ ప్రణిత్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులలో ఎ.అనుష్క 8.98, చింతా మేఘాశ్రీ 8.71, ఎ.ఎం.జాహ్నవి రెడ్డి 8.63, దుర్గం సుస్మ 8.95, శ్రీదేవి నట్టర్ 8.29, పి.స్వేత 8.03, ముదునూరి వర్షిణి 8.57, రంగనాథన్ నిత్యశ్రీ 8,51, వెల్లూరి సాయి శృతి 7.99, అత్యుత్తమ గ్రేట్ పాయింట్ సాధించిన టాపర్లుగా నిలిచారు. విద్యార్థుల కృషి, పట్టుదల అధ్యాపకుల మార్గనిర్దేశన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఇలాంటి మరిన్ని విజయాలు సాదించాలని ఆకాంక్షించారు.

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి, సకాలంలో యూరియా సరఫరా చేయాలి

### రైతు సంఘం నేతలు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా రైతు సంఘం ప్రథమ మహాసభలు శ్రీకాళహస్తి పట్టణం రోటరీ క్లబ్ ఆవరణంలో సోమవారం జరిగింది. రైతు సంఘం నేతలు మాట్లాడుతూ రైతులకు గుట్టబడు ధరలు కల్పించాలని కోరారు. రైతులకు సీలింగ్ లేకుండా యూరియా సరఫరా చేయాలని కోరారు. మొదటగా జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ విచ్చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు మేరకు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నకిలీ విత్తనాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, నిమ్మ జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు 10,000 పెన్షన్ ఇవ్వాలని, కౌలు రైతులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, ఎరువులు విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఈ జిల్లా మహాసభలో తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, చిన్ని రాజు, సుధాకర్ రెడ్డి, గోవింద రెడ్డి, పద్మనాభ రెడ్డి, రూరల్ మండల కార్యదర్శి మించల శివ కుమార్, పట్టణ కార్యదర్శి రెడ్డ గోపి , ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున్, గూడూరు నియోజకవర్గం కార్యదర్శి శశి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు చారులత, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, సహాయ కార్యదర్శి మునిచెందు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ యం వెంకటాచలం , స్ట్రీట్ వెన్డర్స్ నాయకులు జనార్దన్, మురళి, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మలగుంట కల్యాణ వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

**విద్యుత్తు వెలుగులతో విరాజిల్లుతున్న ప్రధాన ఆలయం**

**భక్తులను ఆకట్టుకునేలా అరుదైన పుష్పాలతో వైకుంఠ ద్వారం**

**భక్తులకు సాదర స్వాగతం పలుకుతున్న సప్త ద్వారాలు**

**భద్రత పరంగా పటిష్ట చర్యలు తీసుకున్న పోలీసులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతినగరానికి సమీపంలోని తుమ్మలగుంట గ్రామలోం వెలసియున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం జరిగే వైకుంఠ ఏకాదశి పర్వదినానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే ఆలయం ముందు, పరిసరాల్లో పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేయగా భక్తులకు సాదర





స్వాగతం పలికేలా సప్తద్వారాలు ఏర్పాటు చేశారు. రంగు, రంగుల దీపాలు, వివేషమైన పుష్పాలతో ఆలయం లోపల, బయటకు అందంగా అలంకరించారు. రంగు రంగుల పరదాలతో చలువ పందిర్లు భక్తులకు నీడ నిస్తుండగా పచ్చని తోరణాలు సాదరంగా స్వాగతం పలుకుతున్నాయి. గత వారం రోజులుగా ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు.

**అర్ధరాత్రికి తెరచుకోనున్న వైకుంఠ ద్వారం...** శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి కొలువైన గర్భాలయం చుట్టు వున్న వైకుంఠ ద్వారం మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు తెరవనున్నారు. ప్రత్యేక పూజలు చేసిన తరువాత ఆలయ అర్చకులు, వేదపండితులు, నిర్వాహకులు వైకుంఠద్వార ప్రవేశం చేస్తారు. అనంతరం భక్తులు అందరికీ వైకుంఠద్వార ప్రవేశం కల్పించనున్నారు. భక్తులు ఎంతో భక్తితో ప్రవేశించే వైకుంఠ ద్వారాన్ని అరుదైన పుష్పాలతో అందంగా ముస్తాబు చేశారు. ఓం నమో నారాయణాయః అన్నమంత్రం భక్తులకు నెమ్మదిగా వినిపించేలా అక్కడక్కడ చిన్నపాటి మైక్‌లను పుష్పాల మధ్యాన అమర్చారు.

**స్వాగతం పలుకుతున్న సప్త ద్వారాలు...** ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాల్లో ఏర్పాటు చేసిన సప్త ద్వారాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలయం ముందు కళాకారుల నృత్యాలు ప్రదర్శన చేయడానికి అనువుగా ప్రత్యేకమైన వేదికను ఏర్పాటు చేశారు. అలాగే భక్తులు అందరికీ ఆలయం లోపల, బయట జరిగే వేడుకలు కనిపించేందుకు అక్కడక్కడ ఎల్‌ఈడీ స్క్రీన్‌లను కూడా ఏర్పాటు చేశారు.

**విరాజిల్లుతున్న విద్యుత్తు వెలుగులు...** తుమ్మలగుంట ఆలయంతో పాటు గ్రామ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలకటౌట్లు నుంచి వచ్చే వెలుగులు ఆధ్యాత్మిక శోభను ఉట్టిపడేలా చేస్తున్నాయి. తెలుగు తల్లి విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన పద్మావతీ సమేత శ్రీనివాసుని



విద్యుత్తు కటౌట్ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది విద్యుత్తు వెలుగుల మధ్యన పుష్పాలంకరణ భక్తులకు కనువిందు చేస్తుండగా ఆలయం ముందు వేద పండితులు వేద పఠనం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ధ్వజస్తంభం ముందు గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామిని కొలువుదీర్చనున్నారు.

**భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు...** వైకుంఠ ఏకాదశికి ఒక్క రోజు ముందుగానే పోలీసులు ఆలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. వేలాదిగా తరలివచ్చే ఆలయం వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. అదనపు ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు, 60 మంది పోలీసు సిబ్బంది భద్రతా పరంగా విధులు నిర్వహించనున్నారు. ఇప్పటికే పోలీసులు ఆలయం వద్దకు చేరుకుని నిర్వాహకులతో కలసి భద్రతను సమీక్షించారు.

# టీడీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను గజ పూలమాలతో సత్కరించిన టిడిపి శ్రేణులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు గజపూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రేణిగుంట రోడ్డులోని పార్టీ పార్లమెంటు కార్యాలయంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పనభాక లక్ష్మి, డాలర్స్ దివాకర్ రెడ్డిలు బాధ్యతలు స్వీకరించారు. వారిద్దరిని గజపూలమాలతో సత్కరించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, పుష్పవతి యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణలు ఉన్నారు.



# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి

**భక్తులకు వైకుంఠ ద్వార దర్శనానికి అర్ధరాత్రి నుండే అనుమతి..**

**ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పేడు మండలం వికృతిమాల సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల దర్శనానికి కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఆలయములో విద్యుత్ దీపాల అలంకరణ తో పాటు బెంగళూరు, ఇతర దేశాల నుండి తెప్పించిన పుష్పాలతో అలంకరణ చేశారు. 30వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నుండే భక్తులను వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించిన ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు క్యూలైన్లలో ఎక్కడ ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. వైకుంఠ ఏకాదశితో పాటు 31వ తేదీ బుధవారం ద్వాదశిని పురస్కరించుకొని కూడా వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను అనుమతించునున్నట్లు తెలిపారు. శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు అన్నదాన వితరణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా



వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకొని సామాన్య భక్తులకు అందుబాటులో ఉండే విధంగా వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లు చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. ప్రతి భక్తుడికి స్వామివారి దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఆలయ కమిటీ పని చేస్తోందని, కమిటీ సభ్యులు సేవాభావముతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు వైకుంఠ ద్వార దర్శనంతో పాటు శ్రీ సంతాన సంపద వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల భక్తులకు మేలు జరగడంతో పాటు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలే బలం

**ఉత్తమ కార్యకర్తలకు అవార్డుల పంపిణీ**

**టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీకి మొదట్నుంచి కార్యకర్తలే బలమని, రాబోయే రోజుల్లో మరింత బలోపేతము చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని టిడిపి తిరుపతి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. కపిల్ తీర్థం సమీపంలోని పార్టీ తిరుపతి నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఉత్తమ కార్యకర్తలకు అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చురుకైన కార్యకర్తలే పార్టీకి బలమని సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కార్యకర్తల కృషిని యువ నేత నారా లోకేష్ హృదయపూర్వకంగా ప్రశంసిస్తున్నారని చెప్పారు. పార్టీలో మీరందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ ప్రశంస పత్రాన్ని అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషిచేసిన నిజాయితీగల త్యాగశీలి అంకితభావం కలిగిన కార్యకర్తలను గౌరవించేందుకు టిడిపి ఉత్తమ కార్యకర్త అవార్డులను ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందన్నారు. బూతు స్థాయి నుండి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన నిజమైన కార్యకర్తలే ఈ అవార్డ్స్ కు అర్హులని చెప్పారు. భవిష్యత్తు నాయకత్వానికి ప్రోత్సాహం పార్టీ క్యాడర్లో కొత్త ఉత్సాహాన్ని మెమొంటోను సాధించాలన్నదే మా స్పష్టమైన విజనని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త మా కుటుంబ సభ్యుడే నని తెలిపారు. పార్టీకి బలం నాయకత్వం కాదని కార్యకర్తనని తెలిపారు. అనంతరం తిరుపతి నియోజకవర్గంలోని ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రంతో పాటు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నేతలు సూరా సుధాకర్ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, బుల్లెట్ రమణ, పుష్పావతియాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ,రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, మునిశేఖర్ రాయల్, రమణ, మన్యం శ్రీనివాసులు, ఆముదాల తులసి రామ్, నియోజకవర్గం పరిధిలోని క్లస్టర్‌ఇన్చార్జులు, డివిజన్ ఇన్చార్జులు పార్టీ నేతలు పాల్గొన్నారు.

